నమస్తే తెలంగాణ

# మెదక్

I | హైదరాబాద్, శుక్రవారం 23 ఆగస్టు 2024 | MEDAK

సిద్దిపేట ధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్

# రుణమాఫీపై రైతుగర్జన

## ఉమ్మడి మెదక్ జిల్లాలో రణం చేసిన అన్నదాతలు

- ఫ్లకార్డులతో నిరసనలు చేపట్టిన బీఆర్ఎస్ కార్యకర్తలు, రైతులు
- జిల్లా కేంద్రాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు
- ధర్నాకు స్వచ్ఛందంగా తరలివచ్చిన రైతులు
- సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో ధర్నాలు గ్రాండ్ సక్సెస్

సిద్దిపేట, ఆగస్టు 22( నమస్తే తెలంగాణ ప్రతినిధి): రైతులు రణం చేసిండ్రు...సంపూర్ణ రుణమాఫీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేసిండ్రు. అబద్ధాలు వద్దు..రుణమాఫీ ముద్దు...కొందరికి కాదు ..అందరికీ రుణమాఫీ చేయాలి. రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం నశించాలి...చెప్పేది కొండంత..చేసేది గోరంత. ఒక్కో మంత్రి ..ఒక్కో మాట..పూటకో మాట రోజుకో తీరు, రుణమాఫీ చేయకుండా రైతులను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం డౌన్‌డౌన్ అంటూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అన్ని నియోజకవర్గ కేంద్రాలతోపాటు మండల కేంద్రాల్లో గురువారం పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహించారు. ఈ ధర్నాలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఇతర పార్టీ ముఖ్యనాయకులు, రైతులు పాల్గొన్నారు. ఫ్లకార్డులు పట్టుకొని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఆర్డీవోలకు, తహసీల్దార్లకు, వ్యవసాయ శాఖ అధికారులకు సంపూర్ణ రుణమాఫీ చేయాలని వినతి పత్రాలు అందజేశారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. ధర్నాలు ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా సాఫీగా కొనసాగాయి. శాంతియుత పద్ధతిలో నిరసనలను తెలియజేశారు. సిద్దిపేట నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్, జిల్లా రైతు బంధు అధ్యక్షుడు వంగ నాగిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు, గజ్వేల్ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలో స్థానిక నాయకులు, హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్, జనగామ నియోజకవర్గ పరిధిలోని చేర్యాలలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ధర్నాలో పాల్గొన్నారు. మెదక్ నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి

సిద్దిపేట ధర్నాకు హాజరై ఫ్లకార్డులు చూపుతున్న రైతులు

షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్

నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లో భారీ ధర్నాలు

పత్రాల్లో రూ.రెండు లక్షల వరకు రుణమాఫీ కానీ రైతులకు ఆంక్షలు లేకుండా ప్రతి గ్రామంలోని రైతులందరికీ రుణమాఫీ చేయాలని కోరారు. రైతులందరూ రుణమాఫీ కాకపోవడంతో బ్యాంకర్ల చుట్టూ, ఆఫీసర్ల చుట్టూ, నాయకుల చుట్టూ, రైతు వేదికల చుట్టూ తిరిగి తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటివరకు 42శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయిందని, ఇంకా 58శాతం మంది రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేయాల్సి ఉందన్నారు. రైతులకు రుణమాఫీ కాకపోవడంతో రైతులందరూ రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయవలసిన పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులందరికీ షరతులు లేకుం డా పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని కోరారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ విజ్ఞప్తి చేసింది.

కంటారెడ్డి తిరుపతిరెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రం లో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఇతర నేతలు పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మంజూ శ్రీ జైపాల్‌రెడ్డి స్థానిక నేతలు, పటాన్‌చెరు నియోజకవర్గంలోని గుమ్మడిదలలో నాయకులు ఆదర్శ్‌రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్, సోమిరెడ్డి, కొలన్ బాల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి తదితర నేతలు, ఆందోల్ నియోజకవర్గంలోని జోగిపేటలో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, ఇతర నేతలు, నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గ కేంద్రం లో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఇతర నేతలు, జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మె ల్యే మాణిక్‌రావు ఇతర పార్లీ నేతలు ధర్నాలో పాల్గొన్నారు. అన్ని మండల కేంద్రాల్లో స్థానిక నేతలు, మండల ముఖ్యనేతలతో పాటు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఆర్డీవోలకు, తహసీల్దార్లకు వినతిపత్రాలు

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాల అనంతరం ఆర్డీవోలకు, తహసీల్దార్లకు, వ్యవసాయ శాఖ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. వినతి

### ధర్నా సూపర్ సక్సెస్

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల ధర్నా సూపర్ సక్సెస్ అయ్యింది. నియోజకవర్గ కేంద్రాలతోపాటు అన్ని మండల కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ధర్నాలు చేపట్టారు. అయా మండల కేంద్రాల్లో నిర్వహించిన ధర్నా శిబిరాలకు రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేశారు. అన్ని ఆర్థతలు ఉన్న తమకు రుణమాఫీ కాలేదని చెప్పుకున్నారు. ఎన్నికల ముందు అనేక మాయమాటలు చెప్పిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు మాటమార్చి రుణమాఫీ ఎగ్గొట్టే విధంగా వ్యవహరిస్తున్నారని రైతులు విమర్శిస్తున్నారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులకు తక్షణమే రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

గజ్వేల్ పట్టణంలో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి

# సంపూర్ణ రుణమాఫీ చేయాలి

### ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, ఆగస్టు 22: ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటకు విలువ లేకుండా కొర్రీలు పెట్టి సగం మందికి కూడా రుణమాఫీ చేయకపోగా, అబద్ధాలతో కాలం గడుపుతున్నారని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, గజ్వేల్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఐవోసీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. అంతకుముందు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం సంపూర్ణ రుణమాఫీ చేయాలని ఆర్డీవో బన్సీలాల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి, వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ఒకటి, రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే కాళేశ్వరం కూలుతుందని ప్రచారం చేసిన ప్రభుత్వానికి, నేడు గోదావరి జలాలతో కళకళలాడుతున్న మేడిగడ్డ కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ అసమర్థత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు రూ.41 వేల కోట్లతో రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి, రూ.17వేల కోట్లు మాత్రమే చేసి చేతులు దులుపుకోవడంతో రుణమాఫీ కాని రైతులు నేడు బ్యాంకు లు, అధికారుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. రుణమాఫీపై సరైన అవగాహన లేక సీఎం, మంత్రులు తలో మాట మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. త్వరలో గజ్వేల్‌లో కేసీఆర్ నాయకత్వంలో 15వేల మంది రుణమాఫీ కాని రైతులతో భారీ బహిరంగసభ ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, రాష్ట్ర నాయకుడు జుబేర్‌పాషా, ప్యాక్స్ చైర్మన్ వెంకటేశం గౌడ్, మండలాధ్యక్షుడు మధు, నవాజ్‌మీరా, శ్రీనివాస్, కుమార్, మాజీ జడ్పీటీసీలు మ ల్లేశం, అర్జున్‌గౌడ్, బాలమల్లు, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, రాజిరెడ్డి, పాండుగౌడ్, దుర్గయ్య, నరేందర్, కృష్ణ గౌడ్, అహ్మద్, స్వా మి, ఉమార్ పాల్గొన్నారు.

# రుణమాఫీపై పొంతనలేని మాటలు

### బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మాట్లాడుతున్న మెదక్ జిల్లా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్, ఆగస్టు 22 (నమస్తే తెలంగాణ): రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం పొంతనలేని మాటలు చెబుతూ రైతన్నలను మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మెదక్ జిల్లా కేంద్రంలో హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రైతులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్, కౌన్సిలర్ ఆంజనేయులు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు కలిసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ధర్నాలో పాల్గొన్నారు.

### మొసలి కన్నీరు కారుస్తున్న రేవంత్: ఎమ్మెల్సీ

రైతుల పట్ల సీఎం రేవంత్‌రెడ్డి మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పాలనలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని గుర్తు చేశారు. అమలు కానీ హామీలిచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ప్రజలను భ్రమలో పెట్టి ఓట్లు వేయించుకుందని అన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ కన్వీనర్, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, కో కన్వీనర్లు గడ్డమీద కృష్ణాగౌడ్, లింగారెడ్డి, కండెల సాయిలు, జుబేర్ అహ్మద్, మున్సిపల్ కౌన్సిలర్లు ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, విశ్వం, రాజు, శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు మాయ మల్లేశం, చంద్రకళ, మెదక్, చిన్నశంకరంపేట్, పాపన్నపేట మండలాల పార్టీ అధ్యక్షులు అంజాగౌడ్, రాజు, విష్ణువర్ధన్ రెడ్డి, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలాగౌడ్, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు గడిల శ్రీనివాస్ రెడ్డి, నర్సారెడ్డి, రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో ధర్నాకు బయలుదేరుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు, బీఆర్ఎస్ నాయకులు

# అబద్ధాలతో కాలయాపన చేస్తున్న సీఎం

- జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు.. జహీరాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

కోహీర్, ఆగస్టు 22: ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధాలతో కాలయాపన చేస్తున్నారని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు విమర్శించారు. రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ సంపూర్ణంగా చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి హరీశ్‌రావు ఆదేశాల మేరకు గురువారం జహీరాబాద్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ గత డిసెంబర్ 9వ తేదీన రూ.రెండు లక్షల రుణమాఫీ, రూ.15వేల రైతు భరోసా, ఆసరా పింఛన్లు రెండింతలు, దివ్యాంగులకు రూ.6వేలు, ప్రతి మహిళకు రూ.2,500, నిరుద్యోగ భృతి రూ.4వేలు, రెండు లక్షల ఉద్యోగాలు, కల్యాణలక్ష్మి పథకానికి రూ.లక్షతోపాటు తులం బంగారం ఇస్తామని చెప్పారని గుర్తు చేశారు. ఒక్క పథకాన్ని అయినా అమలు చేశారా అని మండిపడ్డారు. రుణమాఫీపై సీఎం ఒక విధంగా, డిప్యూటీ సీఎం మరో విధంగా, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇంకోలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రైతులందరికీ ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని సూచించారు. నీతి, నియమాలతో పాలన చేయాలన్నారు. పండబెట్టి తొక్కుతం, పేగులు మెడల వేసుకుంటం అని సీఎం మాట్లాడడం ఎంతవరకు సమంజసమన్నారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం, ఆయా మండలాల అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, నర్సింహులు, నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు విజయ్‌కుమార్, గుండప్ప, నామ రవికిరణ్, అనుషమ్మ, షేక్ ఫరీద్ తదితరులున్నారు.

# ప్రభుత్వానికి దమ్ముంటే రుణమాఫీపై చర్చ పెట్టాలి

### మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

అందోల్, ఆగస్టు 22: కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే గ్రామాల్లో రుణమాఫీపై బహిరంగ చర్చ పెట్టాలని అం దోల్ మాజీఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ సవాల్ విసిరారు. రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల సందర్భంగా రైతువేదికల్లో సంబురాలు చేశారో ఇప్పుడూ కూడా రైతులతో సమావేశాలు నిర్వహించి ప్రతి రైతుకు రుణమాఫీ జరిగిందని ధైర్యంగా చెప్పే దమ్ము దా అని ప్రశ్నించారు. గురువారం జోగిపేట వ్యవసాయ కార్యాలయం వద్ద రైతులు, పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించి వ్యవసాయ అధికారి శ్రీహరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆగస్టు15 లోపు రైతులకు రుణమాఫీ చేస్తే పదవికి రాజీనామా చేస్తానని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రకటించడంతో ఆగమేఘాల మీద రైతులకు రుణాలు మాఫీ చేసినట్లు ప్రకటించారు. కానీ, రాష్ట్ర వ్యాప్తంగా సగం మంది రైతులకు కూడా రుణమాఫీ జరగలేదని విమర్శించారు. అమలుకు సాధ్యంకానీ హామీలిచ్చి అడ్డదారిలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అప్పుడే తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, రానున్న రోజుల్లో కాంగ్రెస్‌కు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. అందోల్ ఎమ్మె ల్యే, ఆరోగ్య శాఖ మంత్రికి స్థానిక రైతుల సమస్యలు వారికి పట్ట వా అన్నారు. సీనియర్ నాయకులు జైపాల్‌రెడ్డి, నారాయణ, మాజీ ఎంపీపీ రామాగౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ నాగభూషణం, నాయకులు వెంకటేశం, వీరారెడ్డి, పార్టీ అధ్యక్షులు విజయ్‌కుమార్, విఠల్, శివకుమార్, నర్సింహులు, వీరప్ప పాల్గొన్నారు.

అందోల్: జోగిపేటలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

సిద్దిపేట జిల్లా చేర్యాలలో రైతుల ధర్నాలో మాట్లాడుతున్న జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

# మాఫీ చేసే వరకు పోరాటం ఆగదు

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- చేర్యాల డివిజన్‌లో ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో ర్యాలీ

చేర్యాల, ఆగస్టు 22: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ రుణమాఫీ అయ్యే వరకు రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటాలు చేస్తుందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాలకు చెందిన రైతులు ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగడి బజారులోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన రైతుల ధర్నాలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. రెండ్రోజుల్లో తపాస్‌పల్లి, లద్నూర్ రిజర్వాయర్లకు గోదావరి జలాలు వదలాలి, లేకపోతే రైతులతో కలిసి నీటి పారుదల ఆఫీసులను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు కేసులు పెట్టినా, జైలుకు పంపినా పోరాటాన్ని మాత్రం ఆపేది లేదని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపా రాణీశ్రీధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల్‌నర్సయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అనంతుల మల్లేశం, మేక సంతోశ్‌కుమార్, మంద యాదగిరి, గీస భిక్షపతి, మాజీ ఎంపీపీలు ఉల్లంపల్లి కరుణాకర్, బద్దిపడగ కృష్ణారెడ్డి, తలారి కీర్తనాకిషన్, మాజీ జడ్పీటీసీ సిలివేరు సిద్దప్ప, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సుంకరి మల్లేశం, మాజీ వైస్‌చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీశ్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకాల పర్వతాలు, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు పెడుతల ఎల్లారెడ్డి, వంగ భాస్కర్‌రెడ్డి, చొప్పరి వరలక్ష్మీసాగర్, బీఆర్ఎస్ యూత్ డివిజన్ అధ్యక్షుడు శివగారి అంజయ్య, బీఆర్ఎస్ మహిళా నాయకురాలు ముస్త్యాల అరుణ, పచ్చిమడ్ల మానస, తాడెం రంజిత, మీస పార్వతి, కర్ర అరుణ, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు సీఎం క్షమాపణ చెప్పాలి

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి .. రైతులతో కలిసి భారీ ర్యాలీ, ధర్నా

మెదక్ జిల్లా నర్సాపూర్ ధర్నాకు ర్యాలీగా వస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, రైతులు

నర్సాపూర్, ఆగస్టు 22: తెలంగాణ రైతాంగానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. నర్సాపూర్ పట్టణంలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో గురువారం రైతులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి, ఇప్పుడు రైతులను మోసం చేస్తున్నాడని పేర్కొన్నారు. రుణమాఫీపై సీఎం ఒకమాట అంటే మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వర్‌రావు మరోమాట అంటున్నారని, వీళ్లకే రుణమాఫీ ఎంతుందో తెలియడం లేదని మండిపడ్డారు. రుణమాఫీ కాని రైతులు రాష్ట్ర వ్యాప్తంగా నిలదీస్తూ, ధర్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా రైతులను మోసం చేసిన ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమేనని మండిపడ్డారు. నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్ఠకు బదులు రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటుకు నిరసనగా ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్ నయీమొద్దీన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సత్యంగౌడ్, లేబర్ వెల్ఫేర్ బోర్డ్ మాజీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నర్సింగరావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, బీఆర్ఎస్ యువజన నాయకుడు సంతోష్‌రెడ్డి, మాజీ ఆత్మకమిటీ చైర్మన్ శివకుమార్, బీఆర్ఎస్ నాయకులు పబ్బ రమేశ్, సూరారం నర్సింహులు, షేక్ హుస్సేన్, నాగరాజు గౌడ్, సుధాకర్‌రెడ్డి, రైతు సంఘాల నాయకులు మైసయ్య, యాదాగౌడ్, రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెసోళ్లు ప్రగల్భాలు మానుకోవాలి

### హుస్నాబాద్‌లో రైతు ధర్నాలో మాజీఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

హుస్నాబాద్‌లో ఫ్లకార్డులతో బీఆర్ఎస్ కార్యకర్తలు, రైతులతో కలిసి ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్

హుస్నాబాద్, ఆగస్టు 22: సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రగల్భాలు పలకడం మానుకోవాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. కేవలం మాటలతో మభ్యపెట్టి అధికారంలోకి రావడంతోపాటు అధికారంలోకి వచ్చాక మళ్లీ మాయమాటలతో రైతులు, ప్రజలను సీఎం రేవంత్‌రెడ్డి వంచిస్తున్నారని విమర్శించారు. రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. గురువారం బీఆర్ఎస్ అధిష్ఠానం పిలుపు మేరకు హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో రైతులు, బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. సుమారు రెండు గంటలపాటు రాస్తారోకో జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. వెంటనే రైతులందరికీ రుణమాఫీ చేయాలని, లేకుంటే రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితా వెంకట్, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, మాజీ ఎంపీపీలు లకావత్ మానస, మాలోతు లక్ష్మి, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగం మధుసూదన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, నాయకులు ఎడబోయిన తిరుపతిరెడ్డి, ఆకుల వెంకట్, వెంకట్రాంరెడ్డి, అయిలేని మల్లికార్జున్‌రెడ్డి, వాల నవీన్, వెంకట్రాంరెడ్డి, లక్ష్మణ్‌నాయక్, క్రాంతిరెడ్డి, స్వరూప, విజయభాస్కర్, ప్రభాకర్‌రెడ్డి, పరశురామ్, బోజు రవీందర్, చిరంజీవి, రాజయ్య, శ్రీనివాస్, గీకురు వెంకటేశం, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మెడలు వంచి రుణమాఫీ చేయిస్తాం

### రైతుల ధర్నాలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

ధర్నాలో మాట్లాడుతున్న నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, ఆగస్టు 22: రుణమాఫీతోపాటు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి అమలు చేయిస్తామని నారాయణఖేడ్ మాజీఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. ఆంక్షలు లేకుండా సంపూర్ణంగా రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం నారాయణఖేడ్‌లో రాజీవ్‌చౌక్ వద్ద బీఆర్ఎస్ ఆధ్వర